## నువ్వేకావాలి




- కమల్‌రాజుపై ఎందుకంత నమ్మకం..
- వరుస పరాజయాలు ఎదురౌతున్నా ఆయనకే సీఎం కేసీఆర్ అవకాశం..
- సీఎల్పీ నేత భట్టిని నాలుగోసారి ఢీకొట్టనున్న మాజీ కామ్రేడ్
- మంత్రి పువ్వాడ, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు, కొండబాల కొండంత అండ
- గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ వ్యూహాలు
- కమల్‌రాజు అసెంబ్లీలో అడుగుపెట్టేనా..?

3 లో

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
మంగళవారం 22, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# గులాబీ దూకుడు





- వామపక్షాలతో పొత్తు ప్రస్తావన లేకుండా అభ్యర్థుల ప్రకటన
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ అభ్యర్థులను ప్రకటించిన సీఎం కేసీఆర్
- మాజీ మంత్రి తుమ్మల, జలగంకు దక్కని చోటు
- గతంలో బీఆర్ఎస్ తరపున పోటీచేసి ఓటమి చెందిన వారికి మొండిచేయి
- ఎమ్మెల్యేలు పువ్వాడ, సండ్ర, రేగా, వనమా, కందాళ, హరిప్రియ, మెచ్చాకు ఒకే
- లింగాల, తెల్లం, మదన్‌లాల్‌కు పార్టీ నుంచి రెండోసారి పోటీకి అవకాశం
- వైరాలో రాములు నాయక్‌కు షాకిచ్చిన అధిష్టానం

వనం నాగయ్య, కెరటం న్యూస్

**రానున్న శాసనసభ** ఎన్నికలకు గులాబీ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తన అభ్యర్థులను ప్రకటించింది. ముందు నుండి అందరూ అనుకున్నట్టుగా వామపక్షాలతో ఎలాంటి పొత్తు ప్రస్తావన లేకుండానే సీఎం తమ అభ్యర్థులను ప్రకటించారు. 2018 శాసనసభ ఎన్నికల్లో అధికార పార్టీ తరపున పోటీచేసి ఓటమి చెందిన వారిలో ప్రధానంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సోమవారం ప్రకటించిన జాబితాలో స్థానం దక్కలేదు. ఫలితంగా జిల్లాలో సీనియర్ నాయకునిగా పేరున్న తుమ్మల దారెటన్న అంశంపై సర్వత్రా చర్చ జరిగింది. తుమ్మల ఎంపీగా పోటీచేస్తారా? లేక కాంగ్రెస్, బీజేపీల నుండి కానీ, స్వతంత్రంగా పాలేరు బరిలో పోటీకి దిగుతారా అన్నది సర్వత్రా చర్చనియాంశమైంది. 2014 ఎన్నికల్లో కారు గుర్తుపై గెలిచిన ఒకే ఒక్క అభ్యర్థిగా పేరున్న మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తనయుడు వెంకటరావుకు కూడా ఈ సారి మొండి చేయి చూపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బలమైన ఓటు బ్యాంకు కలిగిన వామపక్షాల మద్దతు దాదాపు లేకపోవడంతో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుపై ప్రభావం ఉంటుందనే చర్చ జరుగుతోంది. ఇదే క్రమంలో కాంగ్రెస్ మంచి అవకాశంగా మలుచుకుని కామ్రేడ్లను కలుపుకు నేందుకు అవకాశాలున్నా యని తెలుస్తోంది. సంబంధిత వివరాలిలా ఉన్నాయి..

2 లో..

# గులాబీ దూకుడు

**ఉమ్మడి జిల్లాలోని** పది అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థుల జాబితాను బీఆర్ఎస్ పార్టీ సోమవారం ప్రకటించింది. ఖమ్మం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు సీఎం కేసీఆర్ సీటు ఖరారు చేశారు. అలాగే ఎమ్మెల్యేలుగా వివిధ పార్టీల నుంచి గెలుపొంది బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆరుగురు శాసన సభ్యులకు కేసీఆర్ టికెట్లు ఇచ్చారు.

## ఖమ్మం ఖిల్లాపై 'పువ్వాడ' మూడోసారి..

**ఖమ్మం నియోజకవర్గ** చరిత్రలో 1952 నుండి 2018 శాసనసభ ఎన్నికల వరకూ ఖమ్మం స్థానంలో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవిని చేపట్టిన ఏకైక వ్యక్తిగా రికార్డు సృష్టించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తాజాగా మూడో సారి తను ఖమ్మం నుండి పోటీచేయనున్నారు. ఇప్పటికే రెండు సార్లు గెలిచిన ఆయన మూడోసారి బరిలో దిగనున్నారు. 2014లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఖమ్మం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన అజయ్‌కుమార్ రెండోసారి విజయఢంకా మోగించారు. 2019లో సీఎం కేసీఆర్ మంత్రివర్గంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

## మధిరకు కమల్‌రాజుకు ముచ్చటగా నాలుగోసారి అవకాశం..

**గెలుపోటములతో** సంబంధం లేకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తూ, పార్టీకోసమే పనిచేస్తానంటున్న జడ్పీ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జీ లింగాల కమల్‌రాజు మధిర బరిలో బీఆర్ఎస్ తరపున రెండోసారి, మొత్తం మీద నాలుగోసారి పోటీకి సిద్ధపడుతున్నారు. ఇప్పటికే హ్యాట్రిక్ ఓటములను చవిచూసిన కమల్‌రాజు ఈ సారి తన గెలుపును ఏ శక్తీ ఆపలేదనీ, బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని ధీమాగా ఉన్నారు. సోమవారం కమల్‌రాజుకు సీటు ఖరారు కాగానే చింతకాని, మధిర, ఎర్రుపాలెం, ముదిగొండ, బోనకల్ మండలాల్లో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పలుచోట్ల ర్యాలీలు చేపట్టారు. 2009, 2014, 2018 ఎన్నికల్లో మధిర నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన కమల్‌రాజ్ నియోజకవర్గంపై పూర్తిస్థాయి పట్టు సాధించిన నేతగా గుర్తింపు పొందారు. 2018 ఎన్నికల్లో దాదాపు గెలుపు అంచుల వరకూ వచ్చి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందిన కమల్‌రాజు ఈ సారి గెలుపు ఖాయమన్న అభిప్రాయంతో ఉన్నారు. 2018 ఎన్నికల తరువాత జరిగిన అన్ని రకాల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందనీ, నియోజకవర్గంలోని మొత్తం 131 పంచాయతీల్లో కమల్‌రాజు నేతృత్వంలో బీఆర్ఎస్ సింగిల్‌గా 70 పంచాయతీలు గెలుపొందింది. ఐదు ఎంపీపీలకు గాను బీఆర్ఎస్ ఒంటరిగా నాలుగు ఎంపీపీలు, నాలుగు జడ్పీటీసీలు గెలుపొందారు. 24 సహకార సంఘాలుంటే అందులో



16 సహకార సంఘాలు గెలుచుకున్నారు. ఒకే ఒక్క మునిసిపాలిటీ ఉంటే సింగిల్ పార్టీగా గెలుపొందిన బీఆర్ఎస్ తప్పకుండా 2023 ఎన్నికల్లో గెలుపు ఖాయమన్న సంకేతాలు ఉండటంతో మరోమారు కమల్‌రాజుకు అధిష్టానం టిక్కెట్ ఖరారు చేసి బరిలో దింపినట్టు బీఆర్ఎస్ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. దళితబంధు పథకం పైలట్ ప్రాజెక్టుగా చింతకాని మండలంలో నాలుగు వేల కుటుంబాలకు రూ.10లక్షల మేలు జరగడం కూడా తన గెలుపుఖాయమని కమల్‌రాజు అంటున్నారు.

## వైరాలో మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్‌కు దక్కిన గౌరవం..

**ఆది నుండీ సంచలన** నియోజకవర్గంగా పేరున్న వైరాలో పార్టీని నమ్ముకున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్‌కు సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారు. రెండు రోజు ల కిందట మదన్‌లాల్‌పై తప్పుడు ప్రచారం నిర్వహించి అధిష్టానం దృష్టిలో పలుచన అయ్యేలా చేసిన కొందరి ప్రయత్నాలు తిప్పి కొడుతూ సీఎం కేసీఆర్ మదన్‌లాల్‌కే మద్దతు పలికారు. ఆయనపై వచ్చిన తప్పుడు ఆరోపణలను ఖాతరు చేయని సీఎం మదన్‌లాల్ నమ్మకాన్ని నిలబెట్టారు. అందుకే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న రాములునాయక్‌కు షాకిచ్చి మదన్‌లాల్‌కు మరోసారి అవకాశం కల్పించారు. దీంతో మదన్‌లాల్ అనుచరులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున వైరా నియోజకవర్గంలో సంబరాలు జరుపుకున్నారు. వైరా అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ఖరారు చేసిన బానోతు మదన్‌లాల్ 2009లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. 2014లో వైఎస్సార్ సీపీ నుంచి పోటీ చేసి గెలిచారు. 2018 ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందారు. రాజకీయ సమీకరణల దృష్ట్యా పార్టీ ఈసారి మదన్‌లాల్ వైపు మొగ్గు చూపినట్లు ప్రచారం జరుగుతోంది. మదన్‌లాల్ తన గెలుపు కోసం ఇక ప్రజాక్షేత్రంలోకి మరింత వేగంగా దూసుకెళ్లనున్నారు.

## సత్తుపల్లి నుంచి నాలుగోసారి సండ్ర..

**సత్తుపల్లి నియోజకవర్గంలో** హ్యాట్రిక్ విజేతగా రికార్డు సృష్టించిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఏకంగా నాలుగోసారి, మొదటి సారి బీఆర్ఎస్ తరపున పోటీకి దిగుతున్నారు. ఇందుకు గాను సోమవారం ప్రకటించిన జాబితాలో బీఆర్ఎస్ అభ్యర్థిగా సండ్ర వెంకటవీరయ్యకు సీఎం కేసీఆర్ టికెట్ ఖరారు చేశారు. 1994లో పాలేరు నుంచి సీపీఎం అభ్యర్థిగా గెలుపొందిన వెంకటవీరయ్య 1999లో అదే నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. 2004లో నియోజకవర్గాల పునర్విభజనలో సత్తుపల్లి నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన సండ్ర 2004, 2009, 2018లో టీడీపీ తరపున వరుసగా గెలిచి హ్యాట్రిక్ సాధించిన నేతగా పేరొందారు. 2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరిన సండ్ర పార్టీలో కీలక నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. మరోసారి విజయం సాధించేందుకు ఇప్పటికే కార్యాచరణ రూపొందించుకున్నారు. తన సామాజిక వర్గంలో బలమైన ఓటు బ్యాంకు కలిగిన సండ్ర నాలుగో సారి సత్తుపల్లిలో తన గెలుపుకోసం కృషిచేసుకుంటున్నారు.

## అనేక సవాళ్ల నడుమ కొత్తగూడెంకు వనమా..

**కొత్తగూడెం నియోజకవర్గంలో** 2018 ఎన్నికల తరువాత ఎమ్మెల్యే వనమా తనయుడు రాఘవ తీరుతో పార్టీతో పాటు ఆయన తండ్రి వనమా కూడా తీవ్ర విమర్శల పాలయ్యారు. అనేక రకాల ఆరోపణలు, విమర్శలు మూటగట్టుకున్నారు. వనమా స్థానంలో మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావుకు టిక్కెట్ వస్తుందన్న చర్చ జరిగింది. కానీ అనూహ్యంగా మాజీ మంత్రి, సీనియర్ శాసనసభ్యుడు వనమా వెంకటేశ్వరరావుకు పార్టీ నేత కేసీఆర్ కొత్తగూడెం టికెట్ ఖరారు చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొంది బీఆర్ఎస్ పార్టీలో చేరిన వనమాకు టికెట్ ఖరారు కావడం సొంత పార్టీలోనే చర్చకు దారితీసింది.

## పాలేరు బరిలో దాన కర్ణుడు కందాల..

**తను ఎమ్మెల్యేగా గెలిచిన** నాటినుండి గడిచిన ఐదేండ్లలో కోట్లాది రూపాయలు పేదలకు సాయం చేస్తూ ప్రతీ గడపకూ తన దాతృత్వాన్ని అందించి అందరివాడిలా పేరుతెచ్చుకున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డికే సీటు ఖరారు కావడంతో గులాబీ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. దానకర్ణుడిగా పేరున్న ఎమ్మెల్యే కందాళ గెలుపుకోసం తామంతా కృషిచేస్తామని వారి అనుచరులు సంబరాలు జరుపుకుంటున్నారు. కందాళ గత ఎన్నికల్లో పాలేరు నుంచి 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొంది అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేందుకు కందాళ వ్యూహ ప్రతివ్యూహాలను రూపొందించుకోవడంలో నిమగ్నమయ్యారు. పాలేరు నియోజకవర్గంలోని దాదాపు అన్ని మండలాల్లో ఎమ్మెల్యే కందాళ సేవా కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతాయనీ, అందరకూ రండి కలిసి బీఆర్ఎస్ గెలుపుకోసం కృషిచేద్దామని సోమవారం తనకు టిక్కెట్ ఖరారు కాగానే ఎమ్మెల్యే కందాళ పిలుపునిచ్చారు.

## పినపాక నుండి కేసీఆర్ నమ్మినబంటు రేగా..

**తాను గెలిచింది** కాంగ్రెస్ నుండే అయినా బీఆర్ఎస్‌లో చేరిన నాటినుండి సీఎం కేసీఆర్‌కు నమ్మిన బంటుగా పేరు తెచ్చుకున్న పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు పార్టీ జిల్లా అధ్యక్షునిగా, ప్రభుత్వ విప్‌గా పనిచేసి పినపాక బరిలో నిలుస్తున్నారు. ఈ మేరకు పినపాక బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావును పార్టీ నేత కేసీఆర్ ఖరారు చేశారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలుపొందిన రేగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి కీలక నేతగా మారారు. దీంతో రేగాను బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేయడంతోపాటు సీఎం కేసీఆర్ ప్రభుత్వ విప్‌గా నియమించారు. మూడోసారి విజయం సాధించేందుకు నియోజకవర్గంపై పూర్తిస్థాయి దృష్టి సారించి ప్రజలతో మమేకమవుతున్నారు.

## 40గంటల్లో భద్రాచలం సీటు దక్కించుకున్న తెల్లం..

**మాజీ ఎంపీ పొంగులేటి** శ్రీనివాసరెడ్డి అనుచరునిగా పేరున్న తెల్లం వెంకటరావు కేవలం 48గంటల్లోనే పార్టీ మారడమే కాకుండా ఏకంగా భద్రాచలం స్థానంలో పోటీచేసేందుకు అధిష్టానం నుండి సీటు దక్కించుకుని సంచలనం సృష్టించారు. ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని తిరిగి వ్యూహాత్మకంగా సొంత పార్టీకి చేరారు. ఫలితంగా భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థిగా తెల్లం వెంకట్రావు పేరును పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. సుధీర్ఘకాలం బీఆర్ఎస్‌లో కొనసాగి కొద్దిరోజులు కాంగ్రెస్‌లో చేరి తిరిగి సొంతగూటికి వచ్చిన తెల్లంకు టికెట్ ఇవ్వడం ద్వారా సముచిత స్థానాన్ని.. ఇచ్చినట్లు పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. వెంకట్రావు 2014లో వైఎస్సార్ సీపీ నుంచి మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. 2018లో భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.

## అశ్వారావుపేటకు మెచ్చా..

**అశ్వారావుపేట బీఆర్ఎస్** అభ్యర్థిగా మెచ్చా నాగేశ్వరరావును పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. పార్టీ విధేయుడిగా, మృధుస్వభావిగా, వివాద రహితుడిగా పేరొందిన మెచ్చా 2014 ఎన్నికల్లో టీడీపీ నుంచి గెలుపొంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మెచ్చా రెండోసారి విజయం సాధించేందుకు కార్యక్షేత్రంలోకి దిగారు.

## ఇల్లెందులో హైడ్రామాకు తెర.. హరిప్రియకు అవకాశం..

**సరిగ్గా మూడు రోజుల** కిందట ఎమ్మెల్యే హరిప్రియకు సీటు ఇవ్వొద్దంటూ ఇల్లందులో బీఆర్ఎస్‌కే చెందిన పలువురు నాయకులు ప్రత్యేక సమావేశం పెట్టి పార్టీ అధిష్టానం దృష్టికి ఫిర్యాదులు చేసినట్టు ఆరోపణలు, విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఇక్కడ అభ్యర్ది మార్పు ఉంటుందన్న చర్చ జరిగింది. కానీ సీఎం ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే భానోతు హరిప్రియానాయక్ పేరును ఖరారు చేస్తూ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన హరిప్రియ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. చివరి నిమిషం వరకు రాజకీయంగా అనేక రకాలుగా ఉత్కంఠ కలిగించిన ఇల్లెందు టికెట్‌ను హరిప్రియకే ఖరారు చేసింది. రాబోవు రోజుల్లో హరిప్రియకు వ్యతిరేకంగా పనిచేసిన వారు ఎలా కలిసి పోతారో చూడాల్సి ఉంది.




వనం నాగయ్య, కెరటం న్యూస్

లింగాల కమల్‌రాజు.. ఈ పేరు తెలియని వారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉండరంటే అతిశయోక్తి కాదు. వామపక్ష విద్యార్థి సంఘం నాయకునిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, మార్క్సిజంపై పట్టు సాధించి క్రమశిక్షణతో సీపీఐ(ఎం)లో అంచలంచెలుగా ఎదిగి వైరా ఎంపీపీగా పనిచేసి, మధిర అసెంబ్లీ బరిలో సీపీఐ(ఎం) అభ్యర్దిగా పోటీలో నిలిచి తన తొలి ప్రయత్నంలోనే కేవలం 1417ఓట్ల తేడాతో గెలుపు ముంగిట ఓటమి చెందిన కమల్‌రాజు ప్రస్తుతం నాలుగో సారి, మొత్తం మీద తన రాజకీయ చరిత్రలో ఐదో సారి తన భవిష్యత్తును పరీక్షించుకునేందుకు సిద్ధపడ్డారు. ఒక సారి ఎమ్మెల్సీగా, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఓటమి పలుకరించినా, తాను ఏనాడూ కుంగిపోలేదు. మొహంలో చిరునవ్వుతో నిత్యం ప్రజల్లోనే ఉన్నారు. ప్రజల తీర్పును గౌరవిస్తూనే తన గెలుపుకోసం ప్రజల్లో ఉంటున్నారు. తాజాగా సోమవారం ప్రకటించిన బీఆర్ఎస్ జాబితాలో లింగాల కమల్‌రాజు పేరు ఉండక పోవచ్చన్న ఊహగానాలు వెలువడ్డాయి. ఇప్పటికే కమల్‌రాజుపై మూడు సార్లు గెలుపొందిన మల్లు భట్టివిక్రమార్కపై వేరొకరిని బరిలో దింపేందుకు బీఆర్ఎస్ పావులు కదుపుతోందని చర్చలు జరిగాయి. కానీ అందరి అంచనాలు తలకిందులు చేస్తూ సీఎం కేసీఆర్ కమల్‌రాజుకే అవకాశం కల్పించారు. మంత్రి పువ్వాడకు కుడి భుజంగా ఉంటూ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల సహకారంతో కమల్‌రాజు మధిర అభ్యర్దిగా మరోమారు బరిలో నిలిచారు. మరి ఇన్ని పరాజయాలు చవిచూసిన వ్యక్తికే మళ్లీ ఎందుకు సీటు ఇచ్చారో ఒక సారి పరిశీలిద్దాం..

# నువ్వే కావాలి





- కమల్‌రాజుపై ఎందుకంత నమ్మకం..
- వరుస పరాజయాలు ఎదురౌతున్నా ఆయనకే సీఎం కేసీఆర్ అవకాశం..
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను నాలుగోసారి ఢీకొట్టనున్న మాజీ కామ్రేడ్
- మంత్రి పువ్వాడ, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు, కొండబాల కొండంత అండ
- ఈ సారి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ వ్యూహాలు
- కమల్‌రాజు అసెంబ్లీలో అడుగుపెట్టేనా..?

## ప్రతీసారీ దోబూచులాడుతున్న విజయం..

వరుసగా మూడు సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో కమల్‌రాజుతో గెలుపు దోబూచులాడుతూనే ఉంది. ఈ నేపథ్యంలో కమల్‌రాజు 2023 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బరిలో దిగి తనకు వచ్చిన అవకాశాన్ని సధ్వినియోగం చేసుకుని అసెంబ్లీలో అడుగుపెడతారా అంటే అది దాదాపు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయని బీఆర్ఎస్ వర్గాలు జోస్యం చెపుతున్నాయి. 2009లో సీపీఐ(ఎం) అభ్యర్దిగా బరిలో దిగిన కమల్‌రాజు కేవలం 1417 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. 2009లో మధిర నియోజక వర్గంలో మొత్తం 1,83,475 ఓట్లు ఉండగా అందులో 1,59,989 ఓట్లు పోలయ్యా యి. ప్రధాన పార్టీలనుండి అభ్యర్థులుగా ఉన్న భట్టి విక్రమార్క (కాంగ్రెస్)కు 59,394 ఓట్లు రాగా, లింగాల కమల్ రాజు(సీపీఐ(ఎం))కు 57,977 ఓట్లు పోలయ్యాయి. కేవలం 1,417ఓట్ల తేడాతో కమల్‌రాజు ఓటమి చెందారు. అనంతరం 2014లోనూ సీపీఐ(ఎం) అభ్యర్దిగా బరిలో దిగిన కమల్‌రాజు 12,329ఓట్ల తేడాతో ఓటమి చెందారు. 2014లో నియోజక వర్గంలో మొత్తం 1,96,917 ఓట్లకు గాను భట్టివిక్రమార్కకు 65,135 ఓట్లు రాగా, కమల్‌రాజుకు 52,806 ఓట్లు పోలయ్యాయి. ఈ క్రమంలో రెండో ఓటమి చవిచూశారు.

## 2018లో కేవలం 1.9శాతం ఓట్ల తేడాతో ఓటమి

అప్పటికే రెండు సార్లు భట్టి విక్రమార్కపై ఓటమి చెందిన కమల్‌రాజు టీఆర్ఎస్ పార్టీలో చేరడంలో మూడో సారి భట్టి విక్రమార్కపైనే పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో కేవలం 1.9శాతం ఓట్ల తేడాతో మూడో సారి ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్ది మల్లు భట్టివిక్రమార్కకు 43.11శాతంతో 80,598ఓట్లు రాగా, కమల్‌రాజుకు 41.21శాతం ఓట్లతో 77,031ఓట్లు పోలయ్యాయి. ఈ సందర్భంలోనూ కేవలం 3,567 ఓట్ల తేడాతో కమల్‌రాజును ఓటమి వెక్కిరించింది. బీఎల్ఎఫ్ అభ్యర్దిగా పోటీచేసిన డా.కోట రాంబాబుకు 12.32శాతం ఓట్లతో 23,03 ఓట్లు, ఆర్‌జేఎస్‌పీ తరపున పోటీచేసిన వెంకటేశ్వరరావుకు 0.66శాతంతో 1228ఓట్లు పోలయ్యాయి. ఇలా గెలుపు అంచుల వరకూ వచ్చి ఓటమి చెందుతున్న కమల్‌రాజును ఎట్టిపరిస్థితు ల్లోనూ అసెంబ్లీకి పంపాలన్న ఆశయంతో మంత్రి పువ్వాడ, జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సహకారంతో మరోమారు సీఎం కేసీఆర్ అవకాశం కల్పించారని చర్చ జరుగుతోంది.

## కమల్‌రాజుపై ఎందుకంత నమ్మకం..

2018 ఎన్నికల అనంతరం మధిర నియోజక వర్గంలో జరిగిన, జరుగతున్న పరిణామాలు లింగా ల కమల్‌రాజుకు అనుకూలంగా ఉన్నట్టు బీఆర్ఎస్ సర్వేలో తేలినట్టు చర్చ జరుగుతోంది. ప్రధానంగా గడిచిన ఎన్నికల్లో కేవలం 1.9శాతం (3,567)ఓట్ల తేడాతో ఓటమి చెందడం, ఆ తరువాత నియోజకవర్గంలో భారీ మార్పులు జరగడం కమల్‌రాజుకు ఈ సారి కలిసొచ్చే అంశమని బీఆర్ఎస్ భావిస్తోంది. 2018 ఎన్నికల తరువాత జరిగిన అన్ని రకాల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందనీ, నియోజకవర్గంలోని మొత్తం 131 పంచాయతీల్లో కమల్ రాజు నేతృత్వంలో బీఆర్ఎస్ సింగిల్‌గా 70 పంచాయతీలు గెలుపొందింది. ఐదు ఎంపీపీలకు గాను బీఆర్ఎస్ ఒంటరిగా నాలుగు ఎంపీపీలు, నాలుగు జడ్పీటీసీలు గెలుపొందారు. 24 సహకార సంఘాలుంటే అందులో 16 సహకార సంఘాలు గెలుచుకున్నారు. ఒకే ఒక్క మునిసిపాలిటీ ఉంటే సింగిల్ పార్టీగా గెలుపొందిన బీఆర్ఎస్ తప్పకుండా 2023 ఎన్నికల్లో గెలుపు ఖాయమన్న సంకేతాలు ఉండటంతో మరోమారు కమల్‌రాజుకు అధిష్టానం టిక్కెట్ ఖరారు చేసి బరిలో దింపినట్టు బీఆర్ఎస్ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. దళితబంధు పథకం పైలట్ ప్రాజెక్టుగా చింతకాని మండలంలో నాలుగు వేల కుటుంబాలకు రూ.10లక్షల మేలు జరగడం కూడా తన గెలుపు ఖాయమని కమల్‌రాజు అంటున్నారు. సోమవారం కమల్ రాజుకు సీటు ఖరారు కాగానే చింతకాని, మధిర, ఎర్రుపాలెం, ముదిగొండ, బోనకల్ మండలాల్లో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పలుచోట్ల ర్యాలీలు చేపట్టారు.

## ఇదీ కమల్‌రాజు బయోడేటా..

ఖమ్మం జిల్లా వైరా మండలం తాటిపూడి శివారు కొస్టాల గ్రామానికి చెందిన తల్లిదండ్రులు: జ్ఞానయ్య, కరుణమ్మ దంపతుల కుమారుడు లింగాల కమల్‌రాజు రాజకీయ జీవితం ఎనిమిదో తరగతి చదివే రోజుల్లోనే విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశించారు. సీపీఐ(ఎం) అనుబంధ సంఘమైన ఎస్ఎఫ్ఐలో విద్యార్థి నాయకుడిగా పనిచేశారు. సుదీర్ఘకాలం పాటు ఆ పార్టీలో వివిధశాఖల్లో పనిచేశారు. 1995లో సీపీఐ(ఎం) మద్దతుతో వైరా మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నికై సేవలందించారు. 2009, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2015లో నాటి వైఎస్సార్ సీపీ నేత, ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. 2015 స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 5 మే 2016న బీఆర్ఎస్‌లో చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మధిర బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2019 స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో జడ్పీటీసీగా గెలిచారు. అనంతరం జడ్పీ ఛైర్మన్ అయ్యారు. అప్పటి నుంచి జడ్పీఛైర్మన్‌గా జిల్లాకు సేవలు అందిస్తున్నారు. తాజాగా బీఆర్ఎస్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబి తాలో కమల్‌రాజు స్థానం సంపాదించారు. కమల్‌రాజుకు భార్య వసంతరాణి(టీచర్), కుమారుడు అభ్యుదయ్, కుమా ర్తె అభిజ్ఞ ఉన్నారు. ఎంఏ (ఎకనామిక్స్) చదివిన కమల్ రాజు రాజకీయ పరమైన అంశాల్లో జాతీయ, అంతర్జా తీయ అంశాలపై క్లాసులు నిర్వహిస్తారు.





# ఖమ్మం జిల్లా బరిలో బీఆర్ఎస్ అభ్యర్థుల బయోగ్రఫీ




ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

**రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులుగా బరిలో దిడి గెలుపే లక్ష్యంగా కృషిచేస్తున్న వారి బయోడేటా కింది విధంగా ఉంది. వారి రాజకీయ నేపథ్యం, కుటుంబ పరిస్థితులు, విద్యార్హతలు, రాజకీయ అనుభవాలు, తదితర విషయాలు ఇలా ఉన్నాయి..**



## ఖమ్మం..

**ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి:** పువ్వాడ అజయ్‌కుమార్
**పుట్టిన తేదీ** : 19 ఏప్రిల్ 1958
**జన్మస్థలం** : కూనవరం, అల్లూరి జిల్లా, ఆంధ్రప్రదేశ్
**తల్లిదండ్రులు** : పువ్వాడ నాగేశ్వరరావు, విజయలక్ష్మి
**భార్య** : పువ్వాడ వసంతలక్ష్మి
**కుమారుడు** : నయన్‌రాజ్
**విద్యార్హత** : అగ్రికల్చర్ ఎమ్మెస్సీ
**రాజకీయ నేపథ్యం** : తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు సీపీఐ సీనియర్ నాయ కుడు. ఆయన రెండుసార్లు ఎమ్మె ల్యేగా, రెండు సార్లు ఎమ్మెల్సీగా చేశారు. ఆయన రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుంటూ పువ్వాడ అజయ్‌కుమార్ 2012లో రాజకీయా ల్లోకి వచ్చారు. నాడు వైఎస్సార్ సీపీలో చేశారు. 2012- 13 వరకు వైఎస్సార్ సీపీ జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఇదే ఏడాది ఆగస్టులో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఖమ్మం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. 2018లో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం సీఎం కేసీఆర్ క్యాబినెట్‌లో రాష్ట్రరవాణాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. మంత్రిగా రాజకీయాల్లో తనదైన మార్క్ చూపిస్తూ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ మన్ననలు పొందారు. ఖమ్మం నగరంతోపాటు రఘునాథపాలెం మండలాన్ని అభివృద్ధి బాట పట్టించారు. పార్టీ అధిష్ఠానం తాజాగా ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో స్థానాన్ని సంపాదించారు. ఖమ్మం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్నారు.



## మధిర..

**మధిర బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి:** లింగాల కమల్‌రాజు
**పుట్టిన తేదీ** : 15 జనవరి 1971
**జన్మస్థలం** : తాటిపూడి శివారు కొస్టాల, వైరా మండలం, ఖమ్మం జిల్లా
**తల్లిదండ్రులు** : జ్ఞానయ్య, కరుణమ్మ
**భార్య** : వసంతరాణి(టీచర్)
**కుమారుడు, కుమార్తె:** అభ్యుదయ్, అభిజ్ఞ
చదువు: ఎంఏ (ఎకనామిక్స్)
రాజకీయ నేపథ్యం: ఎనిమిదో తరగతి చదువుతున్న రోజుల్లోనే కమల్‌రాజు విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశించారు. సీపీఎం అనుబంధ సంఘమైన ఎస్ఎఫ్ఐలో విద్యార్థి నాయకుడిగా పనిచేశారు. సుదీర్ఘకాలం పాటు ఆ పార్టీలో వివిధశాఖల్లో పనిచేశారు. 1995లో సీపీఎం మద్దతుతో వైరా మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నికై సేవలందించారు. 2009, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2015లో నాటి వైఎస్సార్ సీపీ నేత, ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. 2015 స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 5 మే 2016న బీఆర్ఎస్‌లో చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మధిర బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2019 స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో జడ్పీటీసీగా గెలిచారు. అనంతరం జడ్పీ చైర్మన్ అయ్యారు. అప్పటి నుంచి జడ్పీచైర్మన్‌గా జిల్లాకు సేవలు అందిస్తున్నారు. తాజాగా బీఆర్ఎస్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో కమల్‌రాజు స్థానం సంపాదించారు. ఆయన మధిర బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్నారు.

## పాలేరు..

**పాలేరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి:** కందాళ ఉపేందర్‌రెడ్డి



**పుట్టిన తేదీ** : 9 జనవరి 1960
**జన్మస్థలం** : రాజుపేట, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా
**తల్లిదండ్రులు:** కందాళ నర్సింహారెడ్డి, మోహినీదేవి
**భార్య** : కందాళ విజయమ్మ
**కుమార్తెలు** : దీపిక, దీప్తి
**చదువు** : బీఎస్సీ
**కుటుంబ నేపథ్యం:** తండ్రి నర్సింహారెడ్డి, మోహినీదేవి కాంగ్రెస్ పార్టీ నాయకులు. తండ్రి నాడు సర్పంచ్‌గా సేవలందించారు. కాంగ్రెస్‌పార్టీలో జిల్లాస్థాయి పదవులు పొందారు.
**రాజకీయ నేపథ్యం:** 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. తర్వాత కొంతకాలానికి బీఆర్ఎస్‌లో చేరారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామికావడమంటే ఇష్టం. నిరుపేద విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పాటునందించడం, వారిని వృద్ధిలోకి తీసుకురావడం ప్రధాన ధ్యేయం.

## సత్తుపల్లి..

**సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి :** సండ్ర వెంకటవీరయ్య
**పుట్టిన తేదీ:** 15 ఆగస్టు 1968
**జన్మస్థలం:** రాజుపేట, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా
**తల్లిదండ్రులు:** భిక్షం, లక్ష్మమ్మ
**భార్య:** మహాలక్ష్మి
**కుమారులు:** భార్గవ్, తేజ
**చదువు:** డిగ్రీ
**రాజకీయ ప్రస్థానం:** అత్యంత నిరుపేద కుటుంబంలో పుట్టిన సండ్ర వెంకటవీరయ్య విద్యార్థి దశలోనే సీపీఎం అనుబంధ విద్యార్థి సంఘమైన ఎస్ఎఫ్ఐకి ప్రాతినిధ్యం వహించారు. ఇదే పార్టీ యువజన సంఘమైన డీవైఎఫ్ఐలో కీలక నేతగా పనిచేశారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిగా జిల్లాలో ఆయనకు గుర్తింపు ఉన్నది. 1994లో పాలేరు నుంచి సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అనంతరం సీపీఎంను వీడి టీడీపీలో చేరారు. ఆ పార్టీ నుంచి వరుసగా 2009, 2014, 2018లో ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించారు. ఈకాలంలోనే రెండుసార్లు తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి సభ్యుడిగా పనిచేశారు. 2018లో ఎమ్మెల్యేగా గెలిచిన కొద్దిరోజులకు బీఆర్ఎస్‌లో చేరారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా



పనిచేస్తున్నారు.



## వైరా..

**వైరా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి:** బానోతు మదన్‌లాల్
**పుట్టిన తేదీ** : 03 మే 1963
**జన్మనస్థలం** : ఈర్లపూడి, రఘునాథపాలెం మండలం, ఖమ్మం జిల్లా
**తల్లిదండ్రులు** : మాన్‌సింగ్, లక్ష్మీరంగమ్మ
**భార్య** : మంజుల
**కుమారుడు, కుమార్తె:** మృగేందర్‌లాల్ (ఐఏఎస్), మనీషాలక్ష్మి (బీటెక్)
**చదువు** : బీటీ (టీటీసీ)
**వృత్తి** : ఉపాధ్యాయుడు, రాజకీయాలు
**రాజకీయ నేపథ్యం** : 1985లో ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి విప్లవ రాజకీయాల్లోకి వచ్చారు. న్యూడెమోక్రసీ పార్టీ విద్యార్థి విభాగమైన పీడీఎస్‌యూలో సేవలు అందించారు. తర్వాత ఆ పార్టీని విడిచి కాంగ్రెస్ పార్టీ విద్యార్థి అనుబంధ సంఘంలో పనిచేశారు. 1989, 1993 సంవత్సరాల్లో పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా కొలువు సాధించి కూడా రాజకీయాలపై ఆసక్తితో ఉద్యోగంలో చేరలేదు. 1995-1996వ సంవత్సరంలో ఈర్లపూడి ఎంపీటీసీగా గెలుపొందారు. 1996 నుంచి 2001 వరకు, 2006 నుంచి 2011 వరకు ఈర్లపూడి సర్పంచ్‌గా మదన్‌లాల్ పనిచేశారు. 2009లో వైరా నియోజకవర్గం నుంచి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం వైసీపీలో చేరారు. 2014లో వైరా నుంచి వైసీపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరారు. 2018లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. తాజాగా బీఆర్ఎస్ అధిష్ఠానం ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో ఆయన స్థానం పొందారు. ఆయన వైరా నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్నారు.